# కరెంట్ అఫైర్స్

# ప్రతిభ

బాలకార్మిక రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం, ప్రజలు మమేకమయ్యేలా చేసేందుకు 'ప్లాట్‌ఫాం ఫర్ ఎఫెక్టివ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఫర్ నో చైల్డ్ లేబర్ (పెన్సిల్)' పోర్టల్‌ను 2017 సెప్టెంబరు 26 న కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దిల్లీలో ప్రారంభించారు. కార్మికశాఖ మంత్రి సంతోష్ గంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన 'నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ చైల్డ్ లేబర్' కార్యక్రమంలో నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థి, పలు రాష్ట్రాల కార్మిక మంత్రుల సమక్షంలో మంత్రి ఈ పోర్టల్‌ను ప్రారంభించారు.

# 'పెన్సిల్' పోర్టల్ ఉద్దేశం ఏమిటి...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అంతర్గత భద్రతను పటిష్టపరచడానికి 'పోలీసు దళాల ఆధునికీకరణ' (ఎంపీఎఫ్) పేరుతో ఎంత మొత్తం ఖర్చు చేసేందుకు 2017 సెప్టెంబరు 27 న కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది? (శాంతి భద్రతల వ్యవస్థను బలోపేతం చేసి, తీవ్రవాదంపై సమర్థంగా పోరాడటానికి ఈ నిధులను 2017 - 18 నుంచి 2019-20 మధ్య ఖర్చు చేయనున్నారు. అంతర్గత భద్రతకు ఇంత ఎక్కువ మొత్తం ఖర్చు చేయనుండటం ఇదే మొదటిసారి.)
   ఎ) రూ. 15,060 కోట్లు  బి) రూ. 20,060 కోట్లు
   సి) రూ. 25,060 కోట్లు  డి) రూ. 30,060 కోట్లు
2. వివిధ ప్రభుత్వ పథకాలు, రాయితీలను పొందడానికి అవసరమైన 'ఆధార్'ను తీసుకునేందుకు గడువును 2017 అక్టోబరు 1 నుంచి కేంద్ర ప్రభుత్వం ఎంతకాలం పాటు పొడిగించింది? (పేద మహిళలకు ఉచిత వంట గ్యాస్, కిరోసిన్/ ఎరువుల రాయితీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఉపాధి హామీ లాంటి 135 పథకాల లబ్ధిదారులు ఈ గడువులోగా ఆధార్ పొందాల్సి ఉంటుంది. గతంలో ఇచ్చిన గడువు సెప్టెంబరు 30 తో ముగిసింది.)
   ఎ) ఒక నెల  బి) రెండు నెలలు
   సి) మూడు నెలలు  డి) నాలుగు నెలలు
3. ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) రూపొందించిన అంతర్జాతీయ పోటీతత్వ సూచీ - 2017 లో అత్యంత పోటీనిచ్చే ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది? (మొత్తం 137 దేశాల్లో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో నిలిచింది. అమెరికా, సింగపూర్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి).
   ఎ) 10 వ స్థానం  బి) 20 వ స్థానం
   సి) 30 వ స్థానం  డి) 40 వ స్థానం
4. ఏ దేశ మాజీ ప్రధానమంత్రి అయిన ఇంగ్లక్ షినవత్రకు 2017 సెప్టెంబరు 27 ఆ దేశ సుప్రీంకోర్టు అయిదేళ్ల జైలుశిక్ష విధించింది? (ఈమె బియ్యం రాయితీ పథకంలో నిర్లక్ష్యం వహించి, ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించారని కోర్టు తేల్చింది. 2014 లో సైనిక తిరుగుబాటు వల్ల ఇంగ్లక్ ప్రభుత్వం కూలిపోయింది.)
   ఎ) థాయిలాండ్  బి) ఇండోనేషియా
   సి) మలేషియా  డి) ఫిలిప్పీన్స్
5. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా సంపాదిస్తున్న టీవీ తారల్లో బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ఎన్నో స్థానంలో నిలిచారు? (ప్రియాంక రూ. 65.52 కోట్ల పారితోషికంతో ఫోర్బ్స్ జాబితాలో స్థానం పొందారు. 'క్వాంటికో' టీవీ షోతో పశ్చిమ దేశాల్లో వినోద రంగంలోకి అడుగు పెట్టిన ప్రియాంక 'బేవాచ్' సినిమాతో హాలీవుడ్‌లో తన స్థానాన్ని పదిలపరచుకున్నారు. రూ. 271.85 కోట్ల ఆర్జనతో కొలంబియా నటి సోఫియా వెర్గారా వరుసగా ఆరో ఏడాది ఫోర్బ్స్ జాబితాలో నంబర్‌వన్ స్థానంలో నిలిచారు).
   ఎ) రెండో స్థానం  బి) నాలుగో స్థానం
   సి) ఆరో స్థానం  డి) ఎనిమిదో స్థానం
6. 2017 సెప్టెంబరు 26 న దిల్లీలో నిర్వహించిన శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి (సీఎస్ఐఆర్) ప్లాటినం జూబ్లీ ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎవరు హాజరయ్యారు (సీఎస్ఐఆర్‌ను 1942 సెప్టెంబరు 26 న ఏర్పాటు చేశారు. 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2016 సెప్టెంబరు 26 న సీఎస్ఐఆర్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఏడాది పాటు ఈ ఉత్సవాలను నిర్వహించారు.)
   ఎ) రామ్‌నాథ్ కోవింద్  బి) ఎం. వెంకయ్యనాయుడు
   సి) నరేంద్ర మోదీ  డి) జస్టిస్ దీపక్ మిశ్రా
7. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) సెప్టెంబరులో ఎంత శాతానికి తగ్గించింది? (జులైలో అంచనా వేసిన దానితో పోలిస్తే ఇది 0.4 శాతం తక్కువ. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా వృద్ధి అంచనాలను 7.6 శాతం నుంచి 7.4 శాతానికి ఏడీబీ తగ్గించింది).
   ఎ) 7%  బి) 7.2%  సి) 7.4%  డి) 7.6%
8. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముప్పై ఒక్క తెలంగాణ జిల్లాల నుంచి వేలాది మంది మహిళామణులు పాల్గొని హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 'మహా బతుకమ్మ' పూల ఉత్సవాన్ని ఏ రోజున నేత్రపర్వంగా నిర్వహించారు?
   ఎ) 2017 సెప్టెంబరు 25  బి) 2017 సెప్టెంబరు 26
   సి) 2017 సెప్టెంబరు 27  డి) 2017 సెప్టెంబరు 28
9. క్రీడల్లో చక్కని ప్రతిభ చూపుతున్న యువతను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు అనువుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'టాప్ (టార్గెట్ ఒలింపిక్ పోడియం - TOP)' స్కీమ్ కింద దేశవ్యాప్తంగా ఎంతమంది క్రీడాకారులు ఎంపికయ్యారు? (విభిన్న అంశాల్లో ఎంపికైన ఈ క్రీడాకారుల్లో ఒక్కొక్కరికి నెలకు రూ. 50 వేల చొప్పున అందిస్తారు.)
   ఎ) 132  బి) 142  సి) 152  డి) 162
10. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2017 సెప్టెంబరు 25 న అయిదుగురు సభ్యులతో కూడిన ఆర్థిక సలహా మండలి (ఈఏసీ)ని ఏర్పాటు చేశారు. దీనికి ఎవరు నేతృత్వం వహిస్తారు? (ఈ మండలి ఆర్థిక, ఇతర అంశాలను విశ్లేషించి, ప్రధానమంత్రికి సలహాలు అందజేస్తుంది. ఈ మండలిలోని మిగిలిన నలుగురు సభ్యులు: రతన్ వటల్, సుర్జిత్ భల్లా, రథిన్ రాయ్, అషిమ్ గోయల్)
   ఎ) వి.కె. సారస్వత్  బి) రమేష్ చంద్
   సి) బిబేక్ దేబరాయ్  డి) రాజీవ్ కుమార్
11. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
   1) గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు ఉద్దేశించిన 'సౌభాగ్య' పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2017 సెప్టెంబరు 25 న దిల్లీలో ఆవిష్కరించారు.
   2) 15 నెలల్లోగా (2018 డిసెంబరు నాటికి) నాలుగు కోట్ల కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
   3) ఇప్పటికే అయిదు కోట్ల కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్న ప్రభుత్వం తాజాగా 'ప్రధానమంత్రి సహజ్ బిజిలీ హర్ ఘర్ యోజన్' (సౌభాగ్య) పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం రూ. 16,320 కోట్లు కేటాయించింది.
   4) భాజపా సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.
   ఎ) 1, 2, 3  బి) 1, 3, 4
   సి) 1, 2, 4  డి) పైవన్నీ
12. తమ దేశంలోని మినరల్నీ వోడీలో రష్యా ఏ దేశంతో కలిసి 2017 సెప్టెంబరు 25 నుంచి రెండు వారాల పాటు సంయుక్త యుద్ధ విన్యాసాలను చేపట్టింది? ('ద్రుజ్బా - 2017' పేరిట ఈ విన్యాసాలను చేపట్టారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, రక్షణ బంధాన్ని మెరుగుపరుచుకోవడమే ఈ విన్యాసాల లక్ష్యం అని రష్యా ప్రకటించింది.)
   ఎ) పాకిస్థాన్  బి) ఇండియా  సి) చైనా  డి) జపాన్
13. బ్రిటన్‌కు చెందిన 'ఇండో-యూరోపియన్ బిజినెస్ ఫోరం' (ఐఈబీఎఫ్) సంస్థ ఎవరికి ఎక్సలెన్స్ అవార్డు ప్రకటించింది? (నవంబరు 17 న బ్రిటన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఉద్దానం కిడ్నీ పీడితులను ఆదుకోవడానికి చొరవ చూపినందుకు, చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ చేనేత కళాకారులకు వెన్నుదన్నుగా నిలిచినందుకు, సామాజిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నందుకు ఈ అవార్డును ప్రకటించారు.)
   ఎ) జూనియర్ ఎన్టీఆర్  బి) పవన్ కళ్యాణ్
   సి) మహేష్ బాబు  డి) అల్లు అర్జున్
14. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా 2017 అక్టోబరు 1 న ఎవరు బాధ్యతలు చేపట్టారు? (సెప్టెంబరు 30న పదవీ విరమణ చేసిన దినేష్ కె. సరాఫ్ స్థానంలో ఈయన నియమితులయ్యారు.)
   ఎ) సునీల్ అరోరా  బి) రాజీవ్ కుమార్
   సి) ఓపీ రావత్  డి) శశిశంకర్
15. నూతన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)గా రాజీవ్ మెహ్రిషి ఏ రోజున పదవీ బాధ్యతలు స్వీకరించారు? (రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. 2020 ఆగస్టు ఏడో తేదీవరకు రాజీవ్ పదవిలో కొనసాగుతారు.)
   ఎ) 2017 సెప్టెంబరు 23
   బి) 2017 సెప్టెంబరు 25
   సి) 2017 సెప్టెంబరు 17
   డి) 2017 సెప్టెంబరు 29
16. సుప్రీంకోర్టు ఈ-ప్యానెల్ ఇన్‌ఛార్జిగా 2017 సెప్టెంబరు 25 న ఎవరు పునర్నియమితులయ్యారు? (కోర్టుల డిజిటలైజేషన్‌లో భాగంగా ఎస్‌హెచ్ కపాడియా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు 2012 లో ఈ-ప్యానెల్ ఏర్పాటైంది.)
   ఎ) జస్టిస్ సునీల్ అంబ్వానీ
   బి) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
   సి) జస్టిస్ ఎం.బి. లోకూర్
   డి) జస్టిస్ రంజన్ గొగోయ్
17. ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజున ఏర్పాటు చేసింది? (గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఛైర్మన్‌గా, ప్రత్యేక కమిషనర్ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. సభ్యులుగా ఎమ్మెల్యేలు వి. కళావతి, పుష్పా శ్రావణి, రాజన్న దొర, కె. సర్వేశ్వరరావు, జి. ఈశ్వరి, వి. రాజేశ్వరి, ఎం. శ్రీనివాసరావుతోపాటు మరో ముగ్గురు అధికారులను నియమించారు.)
   ఎ) 2017 సెప్టెంబరు 25
   బి) 2017 సెప్టెంబరు 26
   సి) 2017 సెప్టెంబరు 27
   డి) 2017 సెప్టెంబరు 28
18. 2018 ఆస్కార్ పురస్కారాలకు ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో పోటీపడేందుకు భారతదేశం నుంచి అధికారికంగా ఏ హిందీ చిత్రం ఎంపికైంది? (అమిత్ మసూర్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు)
   ఎ) ట్యూబ్‌లైట్  బి) కాబిల్
   సి) జగ్గా జాసూస్  డి) న్యూటన్

## జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1–సి | 5–డి | 9–సి | 13–బి | 17–ఎ |
| 2–సి | 6–ఎ | 10–సి | 14–డి | 18–డి |
| 3–డి | 7–ఎ | 11–డి | 15–బి | |
| 4–ఎ | 8–బి | 12–ఎ | 16–సి | |

## కనీస నిల్వ పరిమితి తగ్గింపు...

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సేవింగ్స్ ఖాతాలో కనీస నిల్వ పరిమితిని రూ. 5 వేల నుంచి రూ. 3 వేలకు తగ్గిస్తూ 2017 సెప్టెంబరు 25 న నిర్ణయం తీసుకుంది.
- అక్టోబరు నుంచి సవరించిన కనీస నెలవారీ నిల్వ (ఎంఏబీ) అమల్లోకి వస్తుందని బ్యాంకు ప్రకటించింది. పింఛన్‌దారులు, మైనర్ల ఖాతాలతోపాటు ప్రభుత్వం నుంచి సంక్షేమ ప్రయోజనాలను పొందుతున్న ఖాతాదార్లకు ఈ కనీస నిల్వ నిబంధన వర్తించదు.
- దాదాపు అయిదేళ్ల తర్వాత ఎంఏబీ, కనీస నిల్వ లేకుంటే విధించే ఛార్జీలను 2017 ఏప్రిల్‌లో బ్యాంకు తిరిగి ప్రవేశపెట్టింది.
- మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో కనీస నిల్వ పరిమితి రూ. 5,000గా ఉండగా పట్టణ, సెమీ పట్టణ, గ్రామీణ శాఖల్లో వరుసగా రూ. 3,000, రూ. 2,000, రూ. 1,000గా అప్పట్లో నిర్ణయించింది. అయితే తాజాగా మెట్రో, పట్టణ శాఖలను సమానంగా పరిగణిస్తూ మెట్రో నగరాల్లో ఎంఏబీని రూ. 3,000 కు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

## శక్తిమంతమైన మహిళలు

- 2017 సెప్టెంబరు 26 న ఫార్చ్యూన్ పత్రిక ప్రకటించిన 'అమెరికాకు వెలుపల అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితా'లో భారతీయులైన చందా కొచ్చర్, శిఖా శర్మలకు చోటు దక్కింది.
- 50 మంది మహిళలతో ఫోర్బ్స్ రూపొందించిన ఈ జాబితాలో ఐసీఐసీఐ బ్యాంక్ ఎండీ, సీఈఓ చందా కొచ్చర్‌కు అయిదో ర్యాంకు లభించగా, యాక్సిస్ బ్యాంకు అధిపతి శిఖా శర్మ 21 వ స్థానంలో నిలిచారు.
- ఈ జాబితాలో అత్యంత శక్తిమంతమైన మహిళా వ్యాపారవేత్తగా స్పెయిన్‌కు చెందిన బాంకో శాంతాండర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ అనా బోటిన్‌కు అగ్రస్థానం లభించింది.
- అమెరికాలో అత్యంత శక్తిమంతమైన మహిళా వ్యాపారవేత్తల జాబితాలో పెప్సీ కో ఛైర్‌పర్సన్, సీఈఓ ఇంద్రానూయి రెండో స్థానంలో నిలిచారు. జనరల్ మోటార్స్ ఛైర్‌పర్సన్, సీఈఓ మేరీబార్రా అగ్రస్థానం పొందగా, లాక్‌హీడ్ మార్టిన్ ఛైర్‌పర్సన్ మార్లిన్ హ్యూసన్‌కు మూడోస్థానం దక్కింది.

## మూడేళ్లు పూర్తి చేసుకున్న 'మంగళ్‌యాన్'



ఎంసీసీ తీసిన ఫొటో

- భారత్ తొలిసారిగా అంగారకుడి వద్దకు పంపిన మంగళ్‌యాన్ వ్యోమనౌక 2017 సెప్టెంబరు 24 నాటికి ఆ గ్రహ కక్ష్యలో మూడేళ్లు పూర్తి చేసుకుంది. ఇది ఇప్పటికీ అద్భుతంగా పనిచేస్తోందని ఇస్రో ప్రకటించింది. ఈ వ్యోమనౌక అందించిన శాస్త్రీయ డేటా విశ్లేషణ కొనసాగుతోందని వెల్లడించింది.
- మంగళ్‌యాన్‌ను ఇస్రో 2013 నవంబరు 5 న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ-సీ 25 రాకెట్ ద్వారా ప్రయోగించింది. సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణం అనంతరం ఈ వ్యోమనౌక 2014 సెప్టెంబరు 24 న విజయవంతంగా అంగారకుడి కక్ష్యలోకి ప్రవేశించింది. తద్వారా మొదటి ప్రయత్నంలోనే ఆ గ్రహం వద్దకు చేరుకున్న తొలి దేశంగా భారత్ ఘనత సాధించింది. కేవలం రూ. 450 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టడం విశేషం. అంగారకుడిపై ఉన్న ఖనిజాల తీరుతెన్నుల విశ్లేషణ, జీవజాలం ఉనికికి ఆధారంగా భావిస్తున్న మీథేన్ వాయువు ఆనవాళ్లను పట్టుకోవడం లాంటి లక్ష్యాలను దీనికి నిర్దేశించారు.
- ఇందులో అయిదు సైన్స్ పరికరాలను అమర్చారు. అందులోని మార్స్ కలర్ కెమెరా (ఎంసీసీ) ద్వారా 715 ఫొటోలను తీశారు.
- మంగళ్‌యాన్ మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో 2014 సెప్టెంబరు 24 నుంచి గతేడాది సెప్టెంబరు 23 వరకు అది సేకరించిన డేటాను ఇస్రో విడుదల చేసింది.